క్లుప్తంగా

దసరా ఉత్సవాలకు ఆహ్వానం



జగ్గయ్యపేట అర్బన్: విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభానును ఆహ్వానించారు. శుక్రవారం ఉదయభానును ఆయన నివాసంలో కలిసిన దేవస్థాన కమిటీ సభ్యులు, అధికారులు ఆహ్వాన పత్రికను, తీర్థ ప్రసాదాలను, వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు. అనంతరం దసరా మహోత్సవాలకు హాజరు కావాలని కోరారు. దుర్గ గుడి డైరెక్టర్లు నంబూరి రవి, అల్లూరి భాస్కర్, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కఠారి హరిబాబు, న్యాయవాది సామినేని రాము పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెనుగంచిప్రోలు: చిల్లకల్లు గ్రామంలోని 220 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం పెనుగంచిప్రోలు మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ ఏఈ పూర్ణచంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ నిలిపి వేస్తామన్నారు. వినియోగదారులు గమనించాలన్నారు.

డ్వాక్రా గ్రూపులకు చెక్కుల పంపిణీ

నవాబుపేట(పెనుగంచిప్రోలు): డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని, తిరిగి సకాలంలో చెల్లించాలని స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు, డీసీఎంఎస్ డైరెక్టర్ గింజుపల్లి రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక సంఘ కార్యాలయంలో 5 డ్వాక్రా గ్రూపులకు రూ.55 లక్షల రుణాలు చెక్కుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు రుణ పరపతి పెరిగినందున ప్రతి నెల 5వ తేదీ లోపు వాయిదాలు చెల్లించి పావలా వడ్డీకి అర్హులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బత్తుల సత్యనారాయణ, సిబ్బంది రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక



కంచికచర్ల : ఇటీవల ఉమ్మడి జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో యోగాలో పోటీలో విద్యార్థి వేముల నరసింహారావు ప్రతిభ చూపాడు. ఈనెల 27వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శుక్రవారం గనిఆత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు రంగారావు మాట్లాడుతూ తమ ప్రతిభ కనపర్చి పాఠశాలకు పేరు తీసుకువచ్చాడని అన్నారు. కార్యక్రమంలో పీడీ చింతల నాగమల్లేశ్వరరావు, ఓంకార్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించిన వారిలో ఉన్నారు.

వైఎస్సార్ బీమా సాయం

అనుమంచిపల్లి(జగ్గయ్యపేట): గ్రామానికి చెందిన దాచేపల్లి సైదులు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా మంజూరైన రూ.10 వేలను సర్పంచ్ త్రివేణి నాయుడు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటేశ్వరరావు, వేముల శ్రీను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాభూమి-నాదేశం

నందిగామ: పట్టణంలోని కె.వి.ఆర్ కళాశాలలో శుక్రవారం నా భూమి-నా దేశం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కళాశాల ఆవరణను శుభ్రం చేశారు. అనంతరం పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలపై కళాశాల ప్రిన్సిపాల్ పి.రాయప్ప అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బంది 96 మందికి వైద్యం

జగ్గయ్యపేట అర్బన్: లయన్స్ క్లబ్ ఆఫ్ జగ్గయ్యపేట-ఆంధ్ర హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రెవెన్యూ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు టుడి ఏకో పరీక్ష, కంటి పరీక్షలు, కిడ్నీ స్కానింగ్, దంత పరీక్షలు, చెవి పరీక్షలు, బోన్ స్కానింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని తహసీల్దార్ ఎం.సూర్యారావు ప్రారంభించగా మొత్తం 96 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేశారు. వైద్యులు అచ్యుతబాబు, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాజా కేశవప్రసాద్, కృష్ణమూర్తి, జిల్లా ఉప కోశాధికారి ఖాసిం సైదా, ప్రాంతీయాధికారి మోహన్‌బాబు, ఉప ప్రాంతీయాధికారి నారాయణరెడ్డి, సీనియర్ లయన్స్ సభ్యులు బదరీనారాయణ, ప్రసాద్, అమరనాథ్, వెంకటేశ్వరరావు,మహేష్, డీటీ నాగరాజు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యంపై సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



కొడవటికల్లులో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

చందర్లపాడు(నందిగామ టౌన్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలం కొడవటికల్లు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ గ్రామంలోనే అన్ని విభాగాల స్పెషలిస్ట్ వైద్యులతో వైద్య సేవలందించటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ వైద్య సేవల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికారని గుర్తు చేశారు. రూపాయి ఖర్చు లేకుండా ఇంటి వద్దనే వైద్య సిబ్బంది పరీక్షలు చేసి అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి ఆరోగ్యసురక్ష శిభిరంలో అవసరమైన వైద్యులతో వైద్య సేవలందించి మందులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. మెరుగైన వైద్య సేవలు అవసరమైన వారిని పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేయటమే కాకుండా వైద్యారోగ్య సిబ్బంది దగ్గరుండి ఆస్పత్రులకు తీసుకెళ్లి వైద్యమందించటం జరుగుతుందని చెప్పారు. గత ప్రభుత్వాల హయాంలో మెరుగైన వైద్యం కరువైతే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వైద్యులే ఇంటికి వచ్చి వైద్యమందిస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం శిబిరం వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి మెడికల్ కిట్‌లను పంపిణీ చేశారు. సర్పంచ్ రవిబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, వైద్యారోగ్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల : ప్రతి ఊరులో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రూపకల్పన చేశారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలనే సీఎం జగన్ ఆలోచనన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషకాహార స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచి ప్రత్తిపాటి సునీత, ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, ఉపసర్పంచి ముప్పాళ్ల సత్యనారాయణ, మాజీ సర్పంచి ముప్పాళ్ల నాగేశ్వరరావు, డీఎల్‌పీఓ పీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ కే శిల్ప, ఎంఈఓ బి.బాలాజీ, సీడీపీఓ వి.భాగ్యరేణుక, సూపర్‌వైజర్ తారాబీ, పీహెచ్‌సీ వైద్యులు కే మధురిమ, శ్రావణ్‌కుమార్, నాయకులు ప్రత్తిపాటి కృష్ణమూర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి వనిత, గ్రామ సచివాయ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట(పెనుగంచిప్రోలు): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నవాబుపేట గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. పరీక్షలు చేయించుకున్న రోగులకు మెడికల్ కిట్లను ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్రెముచ్చు మేరీ, ఉప సర్పంచ్ వెంకయ్య, ఎంపీటీసీ సభ్యురాలు మాతంగి శాంతకుమారి, సీడీపీఓ లక్ష్మీభార్గవి, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు గింజుపల్లి శ్రీనివాసరావు, మధు, వైద్యులు సుజని, అరుణ, కాత్యాయని, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఏడుకొండలు, వీఆర్ఓ పి.శ్రీను, మండల సమాఖ్య మాజీ అధ్యక్షురాలు బొమ్మి రాణి, తదితరులు పాల్గొన్నారు.

పొన్నవరం(వీరులపాడు): గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని పొన్నవరం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, ఏఎంసీ మాజీ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు, సర్పంచ్ షోడగిరి రాజశ్రీ, ఎంపీటీసీ సభ్యుడు శీలం రమణారెడ్డి, వైద్యాధికారులు దీపిక, గౌతమ్, ఎంపీడీవో అరుంధతీ దేవి, పలువురు నాయకులు, వైద్యారోగ్య సిబ్బంది, సచివలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



నవాబుపేటలో పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన రోగులు



తిరుమలగిరిలో కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

తిరుమలగిరి(జగ్గయ్యపేట): మండలంలోని తిరుమలగిరి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని శుక్రవారం ఎంపీడీవో రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ శిబిరంలో 300 మందిని వైద్యులు పరీక్షించి మందులు అందజేశారు. ప్రభుత్వ వైద్యులు అనిల్‌కుమార్, కీర్తిరెడ్డి, సచివాలయ కార్యదర్శి నరసింహారావు, నాయకులు తాటి రామారావు, వసంతరావు, ఏడుకొండలు, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహకారంతో గ్రామాల అభ్యున్నతికి కృషి

- ఎమ్మెల్యే జగన్‌మోహనరావు
- తుర్లపాడులో గడప గడపకు మన ప్రభుత్వం



తుర్లపాడులో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

చందర్లపాడు(నందిగామ టౌన్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలంలోని తుర్లపాడు గ్రామంలో శుక్రవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ కరోనా సమయంలో సైతం ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా సంక్షేమ పథకాల అమలులో మాత్రం వెనుకడుగు వేయలేదని తెలిపారు.

ప్రాధాన్యతాక్రమంలో సమస్యల పరిష్కారం. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించటం జరుగుతుందన్నారు. ప్రజలు తెలిపిన ప్రతి ఒక్క సమస్య పరిష్కరించేలా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదయన ఆదేశించారు. మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా ఉండి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పెరమసాని నరసింహారావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, పలువురు నాయకులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పారదర్శక పాలన

- ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను
- పెనుగంచిప్రోలు సచివాలయం-2లో గడప గడపకు మన ప్రభుత్వం



ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న విప్ ఉదయభాను, పక్కన ప్రజాప్రతినిధులు

పెనుగంచిప్రోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో పారదర్శక పాలన ప్రజలకు అందుతోందని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. శుక్రవారం పెనుగంచిప్రోలు సచివాలయం-2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లిన ఆయన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలను ప్రజలకు వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హత ఉండి పథకాలు అందకపోయినా వెంటనే తనకు తెలియజేయాలన్నారు. ఈక్రమంలో ఆయన దృష్టికి ప్రజలు తీసుకు వచ్చిన సమస్యలకు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నేడు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పథకాలు వస్తున్నాయన్నారు. సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, వైఎస్సార్ సీపీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వేల్పుల రవికుమార్, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సొసైటీ అధ్యక్షుడు గింజుపల్లి నరసింహారావు, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, ఉపసర్పంచ్ పాపారావు, ట్రేడ్ యూనియన్ నాయకులు దేరంగుల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, తహసీల్దార్ కె లక్ష్మీకల్యాణి, ఎంపీడీఓ ఎస్‌వీ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

శివాలయాలలో ప్రత్యేక పూజలు

నందిగామ: మాస శివరాత్రి నేపథ్యంలో శుక్రవారం పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిగింది. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కూడలి సంగమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. వీటితోపాటు మండలంలోని పలు శివాలయాలలో విశేష పూజలు జరిగాయి. పట్టణ శివారు పల్లగిరి గుట్టపై గల స్వయంభు శివ లింగం వద్ద, రైతుపేట డౌన్ లోని మున్నేటి తీరానగల విజ్ఞాన నందీశ్వర ఆలయంలో భక్తులు స్వయంగా అభిషేకాలు చేసుకున్నారు.

బీజేపీలో చేరిన సింగవరపు

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం పెరికీడుకు చెందిన న్యూ పవర్‌ప్లాంట్ కన్స్‌స్ట్రక్షన్ అధినేత సింగవరపు సత్య భాస్కర గణేష్‌బాబు బీజేపీలో చేరారు. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ సహాయ మంత్రి నారాయణ స్వామి సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. కేంద్ర సహాయ మంత్రి ఎ.నారాయణ స్వామి పార్టీ కండువా కప్పి సింగవరపు సత్య భాస్కర గణేష్‌బాబును సాదరంగా బీజేపీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటుగా 32 మంది యువకులు బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు, జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ రాజాబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శేషుకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుచ్చిరాజు పాల్గొన్నారు.

హర్ దిల్‌మే వైఎస్సార్



అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో హర్ దిల్ మే వైఎస్సార్-హమ్ సబ్ జగన్ కే సాథ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలోని మక్కా మసీదును సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి షేక్ జుబేర్ ఆధ్వర్యంలో మసీదులో నెలకొని ఉన్న సమస్యలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ముస్లిం మైనార్టీలపై కపట ప్రేమ చూపించారని, దానికి నిదర్శనంగా నాలుగేళ్లలో ఒక్క మైనార్టీకి కూడా క్యాబినెట్లో అవకాశం ఇవ్వకుండా చివరి సంవత్సరం మాత్రమే ఇచ్చారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రిత్వ శాఖ మాత్రమే కాకుండా ఒక మైనార్టీ ఎమ్మెల్యేకు ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చారన్నారు. మైనార్టీ సోదరులంతా సీఎం జగన్‌కు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుకు అండగా ఉండాలన్నారు. ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ జాన్‌మియా, అన్వర్, సోందుమియా, మస్తాన్ వలీ, రహంతుల్లా, ఉద్దండు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు దసరా వేడుకలు



బతుకమ్మలు నెత్తిన పెట్టుకున్న విద్యార్థినులు



అమ్మవార్ల వేషధారణలో విద్యార్థులు



ధర్మవరప్పాడుతండాలో బతుకమ్మలాడుతున్న విద్యార్థినులు



దేవతామూర్తుల అలంకరణలో విద్యార్థులు, పాల్గొన్న విమలాభాను, సుధారాణి

వెంగనాయకునిపాలెం(పెనుగంచిప్రోలు): స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు దసరా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వివిధ రకాల పూలు, ఆకులతో బతుకమ్మలు తయారు చేయించారు. ఆట, పాటలతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పుల్లాసాహెబ్, ఉపాధ్యాయులు జంగాల రామకుమారి, రామనరసింహారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నందిగామ: పలు పాఠశాలలలో శుక్రవారం ముందస్తు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాకతీయ అపోలో పాఠశాలలో విద్యార్థినులు అమ్మవార్ల వేషధారణలతో అలరించారు. శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల్లో కూడా దసరా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా పండుగ ప్రత్యేకత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

ధర్మవరప్పాడుతండ(జగ్గయ్యపేట): గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తుగా శుక్రవారం దసరా పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మలు ఏర్పాటు చేసి కోలాటాలతో బతుకమ్మను నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముక్త్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

జగ్గయ్యపేట అర్బన్: విజయదశమిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక విజ్ఞాన్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డులో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా విమలాభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలాభాను, ఆకుల స్వాతి పాల్గొన్నారు. బతుకమ్మ పాటలకు కోలాటం, నృత్యాలు చేస్తూ పూజలు చేశారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి, స్థానిక ముత్తైదువులు, స్కూల్ బాలికలు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మలను తయారుచేసి వాటికి పూజ చేసి కోలాటం నృత్యాలు చేశారు. హెచ్‌ఎం ఎస్ఎస్ఆర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి

ప్రభుత్వ విప్ ఉదయభాను



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అమ్మ ఒడి, జగన్న విద్యా కానుక, వసతి దీవెన వంటి పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలను సాధించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. తద్వారా పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఊరుకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు.

వెయిటింగ్ హాల్ నిర్మాణానికి హామీ..

గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులను చూసేందుకు తల్లిదండ్రులు ఆరుబయట ఎండలో అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన షెడ్డు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఉపాధ్యాయులు సమస్యలు చెప్పగా పరిష్కరిస్తామన్నారు. కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరునాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, గంగిపోగు శిరీష, కన్నమాల శామ్యూల్, వేల్పుల రవికుమార్, జంగాల వాసు, దొంగల జానకీరామయ్య, మాతంగి వెంకటేశ్వర్లు, యేసుపోగు శ్రీను, గంగిపోగు రమేష్, ప్రిన్సిపల్ కొండపల్లి లక్ష్మీసుజాత, వైస్ ప్రిన్సిపాల్ శౌరీలమ్మ పాల్గొన్నారు.

పంటలను కాపాడుకోవాలి

చెవిటికల్లు(కంచికచర్ల): ఎలుకల నుంచి పంటలను కాపాడుకోవాలని వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టర్ ఏ శారద పేర్కొన్నారు. మండలంలోని చెవిటికల్లులో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ముందుగా వరి పొలాలను ప్రజాప్రతినిధులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విషపు ఎరలను తయారు చేసుకోవాలన్నారు. విషపు ఎరలో 96 శాతం నూకలు, వేరు శెనగనూనె 2 శాతం, లేదా బోమోడైలిన్ 2 శాతం మందులను కలియబెట్టాలన్నారు. మందును బొరియల్లో 10 శాతం వరకు వేసి మూసి వేయాలన్నారు. సర్పంచి బుడ్డి విజయలక్ష్మీ, వైఎస్ ఎంపీపీ వెలగలేటి మాధవి, సొసైటీ అధ్యక్షుడు మంగిశెట్టి పుల్లారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు బుడ్డి సత్యనారాయణ, నాయకులు వెలగలేటి వాసు, బాబు, జిల్లా వ్యవసాయ అధికారి సాకా నాగమణి, జిల్లా వనరుల కేంద్రం డీడీ మాధురిలత, జిల్లా వనరుల కేంద్ర సహాయ వ్యవసాయకులు మోనీషా, శ్రీనివాస్, కే విజయకుమార్, స్వప్న, వీఏఏలు పాల్గొన్నారు.

ఎలుకల నిర్మూలనపై అవగాహన

బలుసుపాడు(జగ్గయ్యపేట): వరి పొలాల్లో ఎలుకల నిర్మూలనకు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీఏ భవాని పేర్కొన్నారు. సామూహిక ఎలుకల నిర్మూలనపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ సూరిబాబు, ఏవో వరలక్ష్మి, వీఆర్వో హుస్సేన్, వీఏఏ సాయిరాం పాల్గొన్నారు.

గుండెపోటుతో స్కూల్ కమిటీ చైర్మన్ మృతి

నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



కల్యాణ్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

కొత్తపేట(కంచికచర్ల) : మండలంలోని కొత్తపేట ఎంపీయూపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముప్పాళ్ల కల్యాణ్ (31) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇంటి వద్ద ఉన్న సమయంలో గుండెపోటు రాగా కుటుంబ సభ్యులు వైద్యశాలకు తీసుకెళుతుండగా మార్గమధ్యలో మరణించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్ గ్రామానికి వెళ్లి కల్యాణ్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించినవారిలో సర్పంచి ప్రత్తిపాటి సునీత, ఉప సర్పంచి ముప్పాళ్ల సత్యనారాయణ, మాజీ సర్పంచి ముప్పాళ్ల నాగేశ్వరరావు, నాయకులు వెల్లంకి రామారావు, వేల్పుల రమేష్, ముప్పాళ్ల అప్పారావు, ప్రతిపాటి కృష్ణమూర్తి ఉన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

జగ్గయ్యపేట అర్బన్: ప్రభుత్వం అందించే రుణాలు సద్వినియోగంచేసుకొని స్వయం సమృద్ధి సాధించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. శుక్రవారం స్థానిక 26వ వార్డు లో కృషి మహిళ, శ్రీదుర్గా భవాని మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్వాక్రా మహిళలే యజమానులుగా మహిళా మార్ట్, డ్వాక్రా బజారు వంటివి ఏర్పాటు చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పెంటి శ్రీనివాసరావు, కౌన్సిలర్ పాకలపాటి సుందరమ్మ, సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, మునిహేరా, వేల్పుల రవికుమార్, జంగాల వాసు, భరద్వాజ్, దొంగల జానకీరామయ్య, కన్నమాల శామ్యూల్, శ్రీధర్, సీవో దుర్గా, అచ్చమ్మ, ఝాన్సీ పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధునిక మహిళలను తయారు చేస్తున్నారని, మహిళలు రొటీన్‌కు భిన్నంగా ఆలోచిస్తే ఆర్థికంగా పురోభివృద్ధి ఉంటుందన్నారు. ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), గరికపాడు కృషి విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో మహిళా కిసాన్ దివస్ నిర్వహించారు. రైతు మహిళా గ్రూపులు అధికంగా చేసిన మండల సమాఖ్య సిబ్బంది రమాదేవి, మంగతాయారును ఘనంగా సత్కరించారు. శాస్త్రవేత్త డాక్టర్ ప్రభావతి, డాక్టర్ కృష్ణంరాజు, ఏపీఎం రాజారావు,వన్నూరప్ప, బొమ్మి రాణి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

సమాచార చట్టంపై అవగాహన

నందిగామ: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని పౌర సమాజ ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కూరగంటి హనుమంతరావు అన్నారు. పట్టణ పరిధిలోని సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి శుక్రవారం సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన 437 జీవో కు సంబంధించి, సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, స్నేహ క్లబ్ జిల్లా గవర్నర్ కె.జెడ్.ఎస్.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

